



వివాహిత ఆత్మహత్య

జీడిమెట్ల: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ అపార్ట్‌మెంట్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన లక్ష్మి(25)కి గత డిసెంబర్‌లో హరికృష్ణతో వివాహం జరిగింది. భార్యాభర్తలు సుభాష్‌నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. హరికృష్ణ ఓ ప్రైవేట్ పరిశ్రమలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. కాగా ఆదివారం ఉదయం లక్ష్మి తాము ఉంటున్న అపార్ట్‌మెంట్ 5వ అంతస్తు నుంచి కిందకు దూకింది. దీనిని గుర్తించిన అపార్ట్‌మెంట్ వాసులు అక్కడకు వెళ్లి చూడగా తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కాగా లక్ష్మికి పెళ్లి ఇష్టం లేని కారణంగానే ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని సమాచారం. మృతురాలి తల్లిదండ్రుల వచ్చిన తర్వాత వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొని, వ్యక్తి మృతి

అబ్దుల్లాపూర్‌మెట్: లారీ ఢీ కొన్న ఘటనలో ఓ వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా ఝరాసంగం మండలం ఈదులపల్లి గ్రామానికి చెందిన బండి వినేష్‌కుమార్(30) ఆదివారం ఉదయం 11.45 గంటలకు పెద్దఅంబర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు కూడలి సమీపంలో విజయవాడ జాతీయ రహదారి దాటుతున్నాడు. ఈ సమయంలో పుణే నుంచి ఒడిస్సా వైపునకు వెళ్తున్న ఓ లారీ వినేష్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడి తలకు తీవ్రగాయాలై.. అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు.

శతాధిక వృద్ధురాలి మృతి



మోతి బాయ్(ఫైల్)

శంకర్‌పల్లి: శతాధిక వృద్ధురాలు మృతి చెందారు. మండలంలోని పర్వేద గ్రామానికి చెందిన కటికె మోతి బాయ్(102) ఆదివారం అనారోగ్యంతో తుదిశ్వాస వీడారు. వంద సంవత్సరాలు జీవించిన బామ్మను కడసారిగా చూసేందుకు గ్రామస్తులు తరలివచ్చారు. ఆమె మనుమడు సతీశ్ మాట్లాడుతూ.. వందేళ్ల వయస్సులోనూ అమ్మమ్మ ఎంతో హుషారుగా ఉండేదని, చిరుతిండికి అయిష్టత చూపేదని పేర్కొన్నారు.

ఘనంగా అందెల జన్మదిన వేడుకలు



మీర్‌పేట: శ్రీరాములుకు శుభాకాంక్షలు తెలుపుతున్న భిక్షపతిచారి తదితరులు



మీర్‌పేట: శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకుడు ముఖేష్‌ముదిరాజ్

మీర్‌పేట: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ జన్మదినం సందర్భంగా మీర్‌పేట కార్పొరేషన్-1, 2 అధ్యక్షులు పసునూరి భిక్షపతిచారి, తులసి ముఖేష్‌ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేయించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు గాజుల మధు, సోమేశ్వర్, భీమ్‌రాజ్, రుద్ర వెంకటేశ్, సూల ప్రభాకర్, కోట్ల గోపాల్, భాస్కర్‌చారి, అనీల్, పోలె రాజు, యాదగిరి, రేణుక, కాశీరాం, జగన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

పహాడీషరీఫ్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ జన్మదినం సందర్భంగా జల్‌పల్లి మున్సిపాలిటీ బీజేపీ నాయకుడు షేర్‌సింగ్ యోగి ఆధ్వర్యంలో శ్రీరాంకాలనీలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అందెల శ్రీరాములుయాదవ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపాల్, వేణుగోపాల్‌చారి, మాధవ్, గోవింద్, అనిల్, సంజూ తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్: జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

రక్తదాన శిబిరం

బడంగ్‌పేట్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం అంబరాన్నంటాయి. మిత్ర బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో అందెల శ్రీరాములుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని శాలువాలు కప్పి, భారీ గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లోని పార్టీ కార్యాలయంలో టపాసులతో అభిమానులు సందడి చేశారు. కాబోయే ఎమ్మెల్యే అంటూ అభిమానులు నినాదాలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులకు, నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మహిళా సోదరిమణులకు అందెల శ్రీరాములు కృతజ్ఞతలు తెలిపారు.

బీటీరోడ్డు పనుల పరిశీలన



రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి, నాయకులు

కందుకూరు: మండల పరిధిలోని గుమ్మడవెల్లి నుంచి తిమ్మాపూర్ వరకు నిర్మిస్తున్న బీటీరోడ్డు పనులను ఆదివారం ఎమ్మెల్యే సబితారెడ్డి పరిశీలించారు. బీఆర్‌ఎస్ హయాంలో రూ.2.40కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్‌ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, వైస్ చైర్మన్ జి.విజేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కారు ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

నాంపల్లి: కారు ఢీకొని ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మాసబ్‌ట్యాంక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మణికంఠ(24) అనే యువకుడు జొమోటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున అతను అమీర్‌పేట నుండి మెహిదీపట్నం వైపు వెళుతుండగా మాసబ్‌ట్యాంక్‌లోని ఖాజా మెన్షన్ హాల్ సమీపంలో గుర్తు తెలియని కారు అతడిని ఢీకొనడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

Last Chance 10th. Inter Direct Degree (Dist), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma MA, M.Com, M.Sc, MBA MCA Regular/ Lateral Entry Ph: 9490577501 [H-783374]

Real Estate

LEASE

Fully Furnished 24,000 SFT 400 Seater Office Space For Lease @ Financial District, Grade A building, Central AC, Grand Atrium. Agents Welcome Ph: 9347576914. [HA-107]

PLOT FOR SALE

100sqyards 1,95,000 near Siddipet 97k Registration.120 sqyad 6 lakhs near Airport shadnagar 2BHK 47 lakhs 1acar 1CR 50 lakhs 8978181683 [H-800531]

Services

BUSINESS SERVICE

మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9100329739 [H-800530]

BUSINESS OFFER

ITR/Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి : 7406393937 [HA-459]

PERSONAL CARE

CHANGE OF NAME

I, SANKARAN GOPINATH SUNIL KUMAR, S/o. SHANKARAN GOPINATHAN NAIR, R/o. 7-2-103, Plot No: 103, Street No: 2, Sai Balaji Nagar, Gandhamguda, Hydershahkote, Hyderabad – 500091. Henceforth I shall be known as Shankaran Gopinathan Sunil Kumar. [HA-1285]

OLD AGE HOME

వృద్ధులు, NRI's, లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి, దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్, ఉప్పల్ &చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్. ఫో, వ. 7981467036, 9391039990, 6281125552 [H-783373]

Wanted

టెలికాలర్స్, రిసెప్షన్, టైపింగ్, డ్రైవర్లు, వీ॥ఎడిటర్లు, గార్డెన్ వర్కర్లు, హెల్పర్స్, సూ॥వై, ఆయాలు. 10-డిగ్రీ, వ:18-72, ఫ్రీ హాస్టల్. 12-24K. ఫోన్: 7780468727 [SCA25003274]

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ: 20K. ఫోన్: 8977639663, 8977639662 [SCA25003196]

MG కార్ షోరూం శంషాబాద్‌లో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్, మెకానిక్‌లు కావలెను. సెల్ : 9491402020, 9492628629. [J-534]

తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రలలో నీటిపారుదల ప్రాజెక్టులను నిర్వహిస్తున్న PVR Projects సంస్థలో పనిచేయుటకు సైట్ అకౌంటెంట్స్ (B.Com), నీటిపారుదల ప్రాజెక్ట్స్‌లో అనుభవం ఉన్న సైట్ సూపర్‌వైజర్స్ మరియు డ్రైవర్స్ (HMV & LMV) కావలెను. Contact No. 040 23338080, 80195 38080 Email: adm.vineela@gmail.com [H-804894]

సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ (10+yrs Exp), సెక్యూరిటీ సూపర్ వైజర్స్ (3+yrs Exp), సెక్యూరిటీ గార్డ్స్ హైదరాబాద్ మొత్తం. Call: 6309847799, 6309857799, 6309897799. [HA-34362]

Required Branch Manager, Operation Manager, Field Officer, Front Office Lady for Security Office @ Jeedimetla. Ph : 040-48445051, 9030473943, 9441950606 [SCA25003109]

Wanted Delivery Boys incharge to work in Dental lab at Sanath nagar, Salary -25k, timing -morning 9:30 am to 10 pm Ph -9989001234 [HA-4079]

FACULTY TEACHERS

Wanted Teachers for all Subjects LKG to X, Tagore's High School, Gandhi Nagar, Jagathgiri Gutta Road, opp.IDPL Colony. Ph: 9399955993,8801064571 [HA-4075]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : జతపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

ఎల్‌ఆర్‌ఎస్@255 కోట్లు

- క్రమబద్ధీకరణకు విశేష స్పందన
- ముగిసిన రాయితీ గడువు



తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయం

తుర్కయంజాల్: అక్రమ లే అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ(ఎల్‌ఆర్‌ఎస్)కు విశేష స్పందన లభించింది. ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25 శాతం రాయితీ కల్పించడంతో దరఖాస్తు దారులు చాలా మంది రుసుం చెల్లించారు. తొలుత మార్చి 31 వరకు రాయితీతో కూడిన గడువు ప్రకటించినప్పటికీ.. తరువాత మరో నెల, అనంతరం మే 3వ తేది వరకు అవకాశం కల్పించింది. దీంతో జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఖాళీ స్థలాల యజమానులు ముందుకు రావడంతో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది.

2,55,923 దరఖాస్తులు

జిల్లాలోని 14 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్ల పరిధి నుంచి 2020 సంవత్సరంలో 2లక్షల 55వేల 923 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో లక్షా 78వేల 591 దరఖాస్తుదారులకు ఫీజు చెల్లించాలని అధికారులు సమాచారం అందజేశారు. దీంతో 65వేల 186 మంది రుసుం చెల్లించారు. దీంతో ప్రభుత్వానికి రూ.255 కోట్ల 56 లక్షల ఆదాయం వచ్చింది. అత్యధిక దరఖాస్తులు తుర్కయంజాల్ నుంచి 54,331 వచ్చినప్పటికీ, ఆదాయం మాత్రం పెద్ద అంబర్‌పేట నుంచి రూ.53 కోట్ల 85 లక్షలు వచ్చింది. బడంగ్‌పేట కార్పొరేషన్ నుంచి రూ.48 కోట్ల 45లక్షలు వచ్చాయి. అత్యల్పంగా శంషాబాద్ మున్సిపాలిటీలో 10,086 అర్జీలు వచ్చినప్పటికీ 111జీఓ పరిధిలో ఉండటంతో కేవలం 270 మందిని మాత్రమే అర్హులుగా పేర్కొంటూ రుసుం చెల్లించాలని సూచించారు. ఇందులో 151 మంది రూ.ఒక కోటి 59 లక్షలు చెల్లించారు.

మరో అవకాశం కల్పిస్తే..

ప్రభుత్వం రాయితీ ప్రకటించిన నాటి నుంచి ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు భారీగా ప్రచారం చేశారు. ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి, దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించారు. సులభంగా అర్థమయ్యేలా మొబైల్‌లో ఫైల్ స్టేటస్ చెక్ చేసుకోవడంతో పాటు, డబ్బులు చెల్లించే వెసులుబాటు కల్పించారు. దీంతో చాలా మంది రుసం చెల్లించారు. గడువు మరింత పెంచి, రాయితీ కల్పిస్తే మరికొందరు ఫీజు చెల్లించే అవకాశాలు ఉంటాయి.

ప్రొసీడింగ్స్‌కు వేచి ఉండాల్సిందే

పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించినప్పటికీ.. వీ టి పరిశీలనకు వేచి చూడక తప్పని పరిస్థితి. వారం క్రితం దరఖాస్తులను కేవలం టౌన్ ప్లానింగ్ అధికారులు అప్రూవల్ చేస్తే సరిపోయేది. కానీ తిరిగి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అంగీకారం కూడా కావాల్సి ఉంది. దీంతో అత్యధికంగా ఫీజులు చెల్లించిన చోట ఇబ్బందులు తప్పేలా లేవు. మూడు శాఖల అధికారులు ఆమోదం తెలిపితే ఎల్‌ఆర్‌ఎస్ ప్రొసీడింగ్ పొందవచ్చు.

రైతులు ఆందోళన చెందొద్దు



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

- తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: అన్నదాతలు ఆందోళన చెందవద్దు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, న్యాయం చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కురిసిన వానకు ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో కుప్పలుగా పోసిన వడ్లు తడిసిపోగా.. ఆదివారం ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వడ్లను కొనుగోలు చేస్తామని చెప్పారు.

విపక్షాల రాజకీయం

ఏనాడు రైతు సంక్షేమం పట్టని విపక్షాలు.. అకాలవర్షానికి ధాన్యం తడిస్తే.. దానిని రాజకీయం చేస్తూ, పబ్బం గడుపుకొనే యత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్‌ఎస్ నేతలకు లేదన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న ఆ పార్టీ.. రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2 లక్షలు మాఫీ చేసిందని పేర్కొన్నారు. సన్నాలకు అదనంగా క్వింటాకు రూ.500 అందిస్తున్నామని చెప్పారు. వ్యవ సాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించి ఆదుకు న్నది కాంగ్రెస్ పార్టేనన్నారు. కార్యక్రమంలో మా ర్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత, వైస్ చైర్మన్ భా స్కర్‌రెడ్డి, తలకొండపల్లి సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీశైలం, పాండు రంగ య్య, రవీందర్, అజీం, రమేశ్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మానయ్య, ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, నాయకులు ఖలీల్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఖాదర్, బాబా, శ్రీపాల్, రాము తదితరులు పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్త!

- విత్తనాల కొనుగోలులో అప్రమత్తం కావాలి
- దుకాణదారులు నిబంధనలు పాటించాలి
- షాబాద్ మండల వ్యవసాయ అధికారి వెంకటేశం



షాబాద్: విత్తన కొనుగోలులో అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారులు సూచించారు. వానాకాలం సీజన్(ఖరీఫ్) ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు వహించాలని షాబాద్ మండల వ్యవసాయ అధికారి వెంకటేశం అన్నారు. ఫర్టిలైజర్ దుకాణదారులు పాటించాల్సిన నిబంధనలను వివరించారు. విత్తన విక్రయ దుకాణాలపై నిఘా ఉంచామని, ఆకస్మిక తనిఖీలు చేసి, రికార్డులు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. విక్రేతలతో మాట్లాడి నిబంధనలు కచ్చితంగా పాటించాలని, తేడా వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనుమతి పొందిన షాపు నుంచే..

వ్యవసాయ శాఖ అనుమతి పొందిన షాపుల నుంచే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలి. బిల్లు తప్పనిసరిగా తీసుకొని, భద్రపర్చుకోవాలి. రసీదుపై విత్తన కంపెనీ నంబర్, తయారీ, ముగింపు తేదీలు ఉన్నాయో లేదో సరి చూసుకోవాలి. బిల్లులపై దుకాణం ముద్ర ఉండేలా చూసుకోవాలి. విత్తనాల మొలక శాతం, తేమ శాతం కచ్చితంగా దుకాణదారులను అడగాలి. విత్తన సంచులు చిరిగినా, రు ంధ్రాలున్నా, తడిసినా కొనవద్దు. విత్తన ప్యాకెట్లు నిల్వ ఉంచినప్పుడు తేమశాతం చూసుకోవాలి. ఆ సంచులపై ప్రామాణికాలు, ఉత్పత్తిదారుల వివరాలు ఉన్నప్పుడు కొనాలి.



షాబాద్‌లో విక్రయానికి సిద్ధంగా విత్తనాల సంచులు

నిబంధనలు తప్పనిసరి

దుకాణం ఎదుట ధరల వివరాలు బోర్డుపై పొందుపరచాలి. లభించే విత్తనాల రకాలు, డీలర్ల వివరాలను పేర్కొనాలి. షాపు లైసెన్స్ వినియోగదారులకు కనిపించేలా ఉంచాలి. స్టాక్, విత్తన వివరాలను రిజిస్టర్‌లో పొందుపర్చాలి. విత్తనాలు, ఎరువుల విక్రయాలు, కంపెనీల పూర్తి వివరాలను నిత్యం వ్యవసాయశాఖకు తెలపాలి.





మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.3 కోట్లు

కమిషనర్ బాలకృష్ణ

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసిందని కమిషనర్ ఎస్.బాలకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఆస్తి పన్ను వసూలులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నేపథ్యంలో కన్సిస్టెంట్ అచీవర్స్ అవార్డుతో ప్రభుత్వం పురస్కరించిందని చెప్పారు. అందుకు పార్కుల అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ నిధులతో పురపాలికలోని పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. 1,8,9 వార్డులకు ప్రత్యేకంగా ప్రభుత్వం నిధులు కేటాయించిందని వెల్లడించారు. ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమైందని స్పష్టంచేశారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐ అశోక్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ ఠాణా సీఐగా వై.అశోక్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేసిన అంజిరెడ్డిని సీసీఎస్‌కు బదిలీ చేయగా, ఆయన స్థానంలో సీసీఎస్‌లో పని చేస్తున్న అశోక్‌రెడ్డిని ఇక్కడికి బదిలీ చేస్తూ రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

సమ్మర్ క్యాంపును వినియోగించుకోండి

ఇబ్రహీంపట్నం రూరల్: వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత రెషిడెన్సియల్ సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ చైర్మన్ అనంగారి భాస్కర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. వేసవి సెలవుల నేపథ్యంలో జిల్లా స్థాయి ఉచిత రెసిడెన్షియల్ స్పెషల్ కోచింగ్ మే 2 నుంచి 14 వరకు ఇబ్రహీంపట్నంలోని గురుకుల విద్యాపీఠ్‌లో ఆర్ట్స్, మేకప్, మ్యూజిక్, డోలక్, డ్రమ్స్, ప్యాడ్స్ కోలాటం, నృత్యం, పాటలు, మాయాజాలం, సైన్స్ ప్రయోగాలు తదితర వాటిపై శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్యాంపునకు 8,9,10 తరగతుల పరీక్ష రాసిన వారే అర్హులని తెలిపారు. పరిమిత సంఖ్యలోనే సీట్లు ఉన్నాయని, పోటీ నేపథ్యంలో ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. చిన్నారులు నిర్వాహకుల సూచనలు, సలహాలను పాటించాలని సూచించారు.

పురివిప్పిన నెమలి

వాతావరణం చల్లగా మారడంతో నెమళ్లు పురివిప్పి నాట్యం ఆడుతున్నాయి. వేసవి తాపంతో ఉన్న ఆ జీవులకు వాతావరణం అనుకూలంగా మారడంతో బయటికి వచ్చి స్వేచ్ఛగా విహరిస్తున్నాయి. కాగా కందుకూరు సమీపంలోని పొలాల్లో ఆదివారం సాయంత్రం ఓ నెమలి పురివిప్పి మిగతా నెమళ్లతో కలిసి తిరుగుతూ సాక్షి కెమెరాకు కనిపించింది.

– కందుకూరు


కందుకూరు సమీపంలో పురివిప్పిన నెమలి

వివాహ వేడుకలో ఎమ్మెల్యే

కందుకూరు: మండల పరిధిలో కొనసాగిన పలు వివాహాలకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే సబితారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.


బీఆర్ఎస్ నాయకుడు కృష్ణగౌడ్ కుమారుడి వివాహ వేడుకలో ఎమ్మెల్యే సబితారెడ్డి





